క్లుప్తంగా

అభ్యంతరాలు తెలియజేయాలి

భువనగిరి : జిల్లాలోని నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో ఈ నెల 1న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పని పనిచేయడానికి దరఖాస్తు చేసుకున్న వారి ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌పై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 5వ తేదీ వరకు తెలియజేయాలని డీఎంహెచ్ఓ పరిపూర్ణచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ లిస్టను కలెక్టర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అభ్యంతరాలను రాతపూర్వకంగా డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలి


రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ అమరేందర్

ఆత్మకూరు(ఎం): ధరణి పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పూర్తి చేయాలని ఆర్డీఓ అమరేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 188 ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఓటరు నమోదు కార్యక్రమంలో వచ్చిన ఫారం-6, ఫారం-7 దరఖాస్తులను, పట్ట భద్రుల ఓటరు నమోదు దరఖాస్తులను పరిశీలించారు.ఆయన వెంట తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ సఫీయోద్దీన్, ఆర్ఐ మల్లిఖార్జున్‌రావు ఉన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం పరిశీలన


వివరాలను అడిగి తెలుసుకుంటున్న డాక్టర్ కల్యాణ్‌సుమన్

రామన్నపేట: మండలంలోని నీర్నేంల గ్రామంలో పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం పల్స్ పోలీయో కార్యక్రమ స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ కల్యాణ్‌సుమన్ పరిశీలించారు. పల్స్ పోలియో చుక్కుల పంపణీ వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఈఓ ఇస్తారి, గోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీరో విద్యుత్ బిల్లుల అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని రాంచంద్రాపురం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి గృహ జ్యోతి లబ్ధిదారులకు జీరో బిల్లులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్వంగ చందు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ పెంటయ్య, భువనగిరి జహంగీర్, కొండోజు సతీష్, సుర్వంగ రవి, చింతల శ్రీశైలం, దొమ్మాటి ఉదయ్, కంసాని నవీన్, ఉగ్గి దుర్గ ప్రసాద్, సిరికొండ తేజ, సుర్వంగ దినేష్ పాల్గొన్నారు.


మొక్కలను సంరక్షించాలి

రామన్నపేట: మండలంలోని నిదాన్‌పల్లి గ్రామంలోని వన నర్సరీని ఎంపీడీఓ యాకూబ్ నాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను, ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలన్నారు. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అంజిరెడ్డి, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సుమన్, ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిశారు. గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. సాగునీటి కాలువల సామర్థ్యం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసరి వెంకటరెడ్డి, చేగురు మచ్చగిరి, ఆరూరు నరసింహ ,కందాటి సోమిరెడ్డి, బోడ విజయ్ కుమార్, వలమాల అంజయ్య, వలమాల కుమార్, లింగస్వామి,రాములు, ధర్మయ్య, యాదయ్య, దాసు,పీసరి ఉప్పల్ రెడ్డి, అరూరు వెంకటయ్య పాల్గొన్నారు.

రమణేశ్వరంలో సప్త దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన


విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న రమణానంద మహర్షి

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని రమణేశ్వరంలో శివశక్తి షిరిడీ సాయి అనుగ్రహ మహాపీఠంలో సిద్ధగురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో సోమవారం సప్త దేవతా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాశి విశాలాక్షి, శివగామి మహాదేవి, నటరాజస్వామి, లక్ష్మీదేవి, మహావిష్ణు, సరస్వతి దేవి, బ్రహ్మదేవుని ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఊపందుకున్న 'ఉపాధి' పనులు

- గ్రామాల్లో ఉపాధిహామీ పనులు షురూ
- రోజూ 1100మంది పనులకు హాజరు
- నిత్యం పని దొరకడంతో కూలీల హర్షం


అడ్డగూడూరులో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలు

అడ్డగూడూరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు మండలవ్యాప్తంగా ఊపందుకున్నాయి. ప్రతి కూ లీకి పని కల్పించడమే లక్ష్యంగా అధికారులు ముందుకెళ్తున్నారు. మండలంలో 17 గ్రామ పంచాయతీలున్నాయి. మొత్తం 5473కుటుంబాలకు జాబ్ కార్డులున్నాయి. ప్రతి రోజు 1100మంది ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారు. ప్రస్తుతం మండలవ్యాప్తంగా చెరువు పూడికతీత పనులు చేపట్టారు. అధికారులు ఎప్పటికప్పుడు పని ప్రదేశానికి వెళ్లి పనుల పురోగతి పరిశీలించడంతో పాటు కూలీలకు కనీస వసతులు సమకూర్చుతున్నారు. పనులు, కూలీల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

రూ.120 నుంచి రూ. 150వరకు వేతనం

ఒక కూలీకి రోజు కు సగటున రూ.120 నుంచి రూ. 150వరకు వస్తుందని చెబుతున్నారు. 15రోజుల కోసారి వారి ఖాతాలో కూలి డబ్బులు జమవుతున్నాయి. కాగా ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు, కూలీలకు లబ్ధి చేకూరుతుంది. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కూ లీలు ఉదయం 9గంటలలోపే పని ప్రదేశానికి చేరుకుంటున్నారు. ఎండ ముదురక ముందే పనులు ముగించుకొని ఇళ్ల వద్దకు చే రుకుంటున్నారు. ప్రభుత్వం నిత్యం పని కల్పించడం, కూలీల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయడంతో కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సంతోషంగా ఉంది

ఊరిలోనే ప్రభుత్వం ఉపాధి చూపడం సంతోషంగా ఉంది. ఉపాధి హామీని పనితో ఎంతో మేలు కలుగుతుంది. రోజు రూ. 120 నుంచి రూ.150 వరకు వేతనం అందుతుంది.


– దాసరి రాములమ్మ, ఉపాధి హామీ కూలీ, అడ్డగూడూరు

కూలీలందరికీ పనులు కల్పిస్తాం

ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన కూలీలందరికీ పనులు కల్పిస్తాం. గ్రామాల్లో నర్సరీల్లో మొక్కల పెంపకం పనులు, కుంటల్లో ,చెరువులో పూడికతీత పనులు చేపడుతున్నాం. సంవత్సరంలో 50రోజులకు తగ్గకుండా పనులకు రాకుంటే జాబ్ కార్డు రద్దు చేస్తాం.


– రవీందర్, ఏపీఓ, అడ్డగూడూరు

కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్


మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

మోటకొండూర్: దేశంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తుందని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ మండల స్థాయి పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజలు మోదీ, బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మోసపూరిత హామీలకు ప్రజలు ఓట్లు వేసి బాధపడుతున్నారన్నారు. దేశం అభివృద్ధి దిశలో సాగాలంటే మళ్లీ బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మోటకొండూర్, చామాపూర్ గ్రామాలకు చెందిన పలువురు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, పడాల శ్రీనివాస్, తిరుమలరెడ్డి, ఎల్లేష్, చంద్రశేఖర్‌రెడ్డి, రవీందర్, శ్రీధర్‌రెడ్డి, బాలరాజుగౌడ్, నరేష్, నా గరాజు, మురళీ, ఉపేందర్, బాలరాజు పాల్గొన్నారు.

బీజేపీకి ప్రజలంతా మద్దతుగా నిలవాలి

రామన్నపేట: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బీజేపీకి మద్దతుగా నిలవాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య అన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని 13, 14వ వార్డుల్లో మెగా బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులయిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో దంతూరి సత్తయ్య, ముగ్గు నర్సింహ, బట్టె రమేష్, ముత్యాల స్వామి, గాదె సురేష్ పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

గుండాల : బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన సాగాలంటే భారత దేశానికి మోదీయే శ్రీరామ రక్ష అన్నారు. అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీరప్ప, మాజీ సర్పంచ్ రావుల మల్లేష్, రుద్రయ్య, మధన్‌మోహన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, మాధవరెడ్డి, బాలయ్య, సోమయ్య, యాదయ్య, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..


ఆలేరురూరల్ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆలేరురూరల్ : మండలంలోని మందనపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.శ్యామసుందరి, లక్ష్మి, మధు, సయ్యద్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం): టి. రేపాకలో..

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుర్కలరేపాక ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వి జయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం


పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ నరాల నిర్మల

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో సోమవారం భ్రమరాంబ కేతమ్మ, మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయ పూజారి ఎర్రబోయిన నర్సింహ యాదవ్, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీ ఉడుత శారదఆంజనేయులు, దయ్యాల నర్సింహ, ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మేటి వెంకటేశం, ఎర్రబోయిన రమేష్ యాదవ్, అమర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు రంగా మల్లేశ్‌గౌడ్, గోమారి ఎల్లారెడ్డి, నాగపురి కృష్ణ, నాగపురి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తోటకూరి వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి గ్రామ శివారులో ఉన్న చంద్రయణగుట్ట పైన సోమవారం చెన్నకేశవస్వామి శ్రీదేవి, భూదేవిలతో కల్యాణోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రుద్రాభిషేకం, కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, లింగయ్య, సత్తయ్య, భాస్కర్, రమణయ్య, మహేందర్, పవన్, నర్సింహులు, శ్రీనివాస్‌లు, మనోహార్, రాజేశ్వర్, బాబు, పలుగుల ఆంజనేయులు, రాంనర్సయ్య, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

లింగబస్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం


లింగబస్వేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు ,అధికారులు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, స్వస్తి వాచనం, అంకురార్పణం, అఖండ దీపారాధన, స్వామి వారి ఊరేగింపు పూజలు నిర్వహించారు. గూడూరు గ్రామంలోని శ్రీఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గణేష్‌యాదవ్, బాల్‌రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రావు, బస్వయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రాజకీయాల్లో రాణించాలి


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

భువనగిరి : మహిళలు రాజకీయాల్లో రాణించాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురిచంద్ర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నారిశక్తి వన్ దన్ మారథాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లక్కాకుల మాధవి, మల్లీక, ఎడ్ల అనితారెడ్డి, స్వాతి,బీజేపీ పట్టణ కమిటి అధ్యక్షుడు పాదరాజు ఉమాశంకర్‌రావు,ప్రధాన ఉడుత భాస్కర్, రామకృష్ణ, రమేష్, జహంగీర్, నర్సింహ, సుధాకర్, నరేష్ పాల్గొన్నారు.

మీడియా పాయింట్ ఏర్పాటు చేయాలి

భువనగిరి టౌన్ : యాదగిరిగుట్ట ఆలయ పరిధిలో మీడియా పాయింట్, గదులు ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు, ప్రధాన కార్యదర్శి కొల్లోజు శివ, నాయ కులు గుజ్జ నరేష్ రాజు, నర్సింహ ఉన్నారు. పుట్టుకతో పోలియో వ్యాధిగ్రస్థుడైన తుర్కపల్లి మండలం వాసాలమర్రికి చెందిన దివ్యాంగుడు కలకొండ క్రిష్ణాచారి చార్జింగ్ ట్రై సైకిల్ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులోని సిద్ధివినాయక బైక్ షోరూంలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ జరిగి దుకాణం పూర్తిగా దగ్ధమైంది. బైక్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.70వేల నగదును సోమవారం బాధితులు కె.రాజు, బి.జగన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఊడుగు నాగరాజు, మహేష్, యాదయ్య, రాములు, శ్రీధర్, శ్రీను, స్వామి, అంజయ్య, జనార్దన్‌రెడ్డి, ప్రవీణ్, ఆంజనేయులు, లక్ష్మణ్, రవి, భాస్కర్, లింగస్వామి, నరేష్, కిరణ్, నర్సింహ, ఐలయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన రిక్షా కార్మికుడు దేశబోయిన చంద్రయ్య (70) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృత దేహాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి రూ.5 వేలు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు అవిశెట్టి అవిలుమల్లు రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్రు, నాగార్జున్‌రెడ్డి, డాక్టర్ ఉయ్యాల అంజయ్య, రాములు, సురేష్, బొల్లు యాదగిరి, నిమ్మల శ్రీను, అవిశెట్టి రాజు, నాగరాజు, సురిగల్ల దశరథ, టైలర్ శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణ శివారులోని దళితులకు చెందిన సీలింగ్ అసైన్డ్ భూముల్లో ఆలయాన్ని నిర్మించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతు కే. జెండగేను కలిసి వినతి పత్రం అందజేశారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


తుర్కపల్లి : సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్, కోనాపూర్, మంతోళ్లమామిడి, వీరారెడ్డిపల్లి, గంధమల్ల గ్రామాల్లో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ముల్కలపల్లి గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి బ్రహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్, వనజహన్మంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంచ్ చాడ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్‌లు బాబునాయక్, ఇమ్మడి మల్లప్ప, నాయకులు వెంకటేశ్‌యాదవ్, మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణ, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి, నిఖిల్, పట్టునాయక్, రఘు, అయిలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ 'గ్యారంటీ'గా అమలు చేస్తాం

బొమ్మలరామారం : ఆరు గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. బొమ్మలరామారం మండలంలోని కోమటికుంటతండా, పిల్లిగుండ్లతండా, కాండ్లకుంటతండా, గోవింద్‌తండా, లక్ష్మీతండా, వాలుతండా, బోటిమీదితండా, జీవులతండా, యావపూర్‌తండా, రంగాపూర్ గ్రామాల్లో సోమవారం సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములునాయక్, నాయకులు బండ వెంకటేష్, మర్రి ఆగంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజునాయక్, మహదేవుని రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

సంస్థాన్ నారాయణపురం : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాబాద్, రాజన్నబావి, మల్లారెడ్డిగూడెం గ్రామాల్లో సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలో 25హెచ్‌పీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, నర్రి పావని, జింకల మారయ్య, రమణారెడ్డి, చంద్రారెడ్డి, సురేష్, లింగస్వామి, మహేష్ పాల్గొన్నారు.

కృష్ణా, గోదావరి జలాలు తీసుకురావాలి

చౌటుప్పల్ : మండలంలోని తంగడపల్లి చెరువులోకి చర్లగూడెం ప్రాజెక్టు నుంచి కృష్ణా జలాలు, పిలాయిపల్లి కాలువ ద్వారా గోదావరి జలాలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ పాషా, నర్సింహ, దండ అరుణ్‌కుమార్, బాలయ్య, ధర్మయ్య, దాసు, శ్రీను, స్వామి, ఈదయ్య, కృష్ణ, కనకయ్య, నర్సింహ, రాములు, యాదయ్య, భిక్షపతి, శంకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, మల్లేషం పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమలో జాతీయ భద్రతా వారోత్సవాలు


భద్రతా పరికరాలను పరిశీలిస్తున్న దివీస్ పరిశ్రమ ప్రతినిధులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ సంస్థ పరిశ్రమలో సోమవారం జాతీయ భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ లోగోను ఆవిష్కరించారు. సేఫ్టీ పరికరాల ప్రదర్శన నిర్వహించారు. పరికరాల గురించి ఉద్యోగులు, సిబ్బందికి భద్రతకు సంబంధించి పలు సూచనలు చేసి ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పరిశ్రమ భద్రతా అధికారి ఎస్.సాంబశివరావు మాట్లాడుతూ పరిశ్రమలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రత చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్‌లు హేమంత్‌కుమార్, శ్రీనివాస్‌రావు, జనరల్ మేనేజర్లు పెండ్యాల సుధాకర్, జి.బాలకిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల తనిఖీ


విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఏఎంఓ శ్రీనివాస్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలను సోమవారం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంఓ) జె.శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రాథమిక సామర్థ్యాలను వ్యక్తిగతంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న అంశాలను, విద్యార్థుల రికార్డులను పరిశీలించి సంతృప్తి చెంది మెరుగైన విద్యను అందించడానికి కావాల్సిన సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి.ప్రమీల, ఉపాధ్యాయులు ఎర్ర జానయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొబైల్ మెడికేర్ యూనిట్ లో భాగంగా సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులకు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, సభ్యులు ఎస్పీ ఉపేందర్ రావు, స్పందన, వెంకమ్మ, లావణ్య, రేణుక, విజయ్ కుమార్, ఇమ్మడి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

భువనగిరి టౌన్ : పట్టణంలో ఈ నెల 6న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ భువనగిరి పార్లమెంటు స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి సందెల శ్రీనివాస్ మాదిగ, దుబ్బ దానయ్య, పల్లెర్ల రాంచందర్, బట్టు మహేందర్, కల్లెం నర్సయ్య, జహంగీర్, లక్ష్మీనారాయణ, రాజు, సల్మాన్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల అంగన్‌వాడీ సెక్టార్‌లో ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వైదేహి మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దంతూరి బాగ్యమ్మ, లక్ష్మి, యమున, ఆరోగ్య సిబ్బంది సంధ్య, మంగ, సునీత, తులసి తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పెసర లింగారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని భవిత కేంద్రాన్ని ఆయన సందర్శించి ఫిజియోథెరఫి క్యాంపును పరిశీలించారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు ఎం.డి.షాజహాన్, షబానా, ఫిజియోథెరఫి డాక్టర్ జగదీష్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు ఆర్.రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మా ప్లాట్లను ఆక్రమించారు


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బాధితులు


- డీబీఆర్ వెంచర్ బాధితుల ధర్నా

భువనగిరి టౌన్ : మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలో గల డీబీఆర్ వెంచర్‌లో తాము కొనుగోలు చేసిన ప్లాట్లు ఆక్రమణకు గురయ్యాయని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు బాధితులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 503,507,509,510,521 ,522, 523,524,530,532 సర్వే నంబర్లలో 14 ఎకరాల 20 గుంటల్లో 121 మంది ప్లాట్లు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. తమ పేరున రిజిస్ట్రేషన్ చేసిన భూములపై మర్యాల గ్రామానికి చెందిన ఈదుల కంటి దయాకర్ అక్రమంగా పట్టా పొందారని ఆరోపించారు. తాము ప్లాట్ల వద్దకు వెళ్లి చూడగా హద్దు రాళ్లు తొలగించి ఫెన్సింగ్ వేసి ఉందన్నారు. ప్లాట్ల వద్దకు వెళ్లే ప్రయత్నం చేయగా నయీం పేరు చెప్పి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తమ ప్లాట్లను తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. బాధితులకు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్‌నాయక్, సందార్‌నాయక్, పలువురు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పిలాయిపల్లి కాలువ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. మండలంలోని రైస్‌మిల్లర్లు సిండికేట్‌గా మారి ఏ-గ్రేడ్ ధాన్యాన్ని బీ-గ్రేడ్ కింద కొనుగోలు చేసి రైతులను మోసం చేశారని విమర్శించారు. ఈ సీ జన్‌లో ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. అవినీతి అక్రమాలకు పాల్ప డిన జూలూరు పీఏసీఎస్ చైర్మన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 స్థానాలను గెలుచుకుని సత్తా చాటుతుందన్నారు.

చంద్రం యాదవ్‌కు నివాళి


చంద్రం యాదవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు దొడ్డమోని చంద్రంయాదవ్ సంతాప సభను సోమవారం నిర్వహించారు. సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌పాల్గొని చంద్రం యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, చిట్టిపోలు శ్రీనివాస్, అమరేందర్, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, సీత వెంకటేశం, బాలనర్సింహ, భిక్షపతి, రామాంజనేయులు, లింగస్వామి, కిరణ్, సుమన్ పాల్గొన్నారు.